వరి సాగులో నారుమడి కీలకం

- **విత్తనాల ఎంపికలో జాగ్రత్తలు తప్పనిసరి**
- **విత్తన శుద్ధితో అధిక దిగుబడికి అవకాశం**

వరి సాగులో నారుమడి యాజమాన్యం కీలకమైనది. నారు బాగుంటేనే పంట బాగుంటుంది. విత్తనాల ఎంపిక నుంచి నారుమడి దశ వరకు జాగ్రత్తలు తీసుకుంటే ఆపైన తెగుళ్ల బెడద, ఇతర సమస్యలు దరిచేరవని వ్యవసాయాధికారులు సూచిస్తున్నారు.

- మక్తల్, జూన్ 30

మక్తల్ పట్టణ సమీపంలో సాగు చేసిన నారుమడి

నారుమడిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు..

నీటి వసతి, ప్రాంతాన్ని బట్టి చీడపీడలను తట్టుకునే వరి విత్తన రకాలను ఎంపిక చేసుకోవాలి. ఆరోగ్యవంతమైన పొలం నుంచి సేకరించిన వడ్ల గింజలను వాడాలి. ఎంపిక చేసిన రకాల కాలపరిమితిని బట్టి నిర్ణీత సమయంలో నారు వేసుకోవాలి, దీర్ఘకాలిక రకాలు 140రోజుల కన్నా ఎక్కువ, జూన్ 20 వరకు మధ్య స్వల్పకాలిక రకాలు. అలాగే 110 నుం చి 135 రోజులు, జులై 15 వరకు స్వల్పకాలిక రకాలు. జూలై చివరి వరకు నారు పోసుకోవచ్చు. ఎకరాల వరి సాగుకు సన్నరకం 20 కిలోల వాడాలి, దొడ్డురకానికి 25కిలోలు వాడాలి. నాటేముందు మొలక శాతాన్ని పరీక్షించుకొని నీరుపెట్టేందుకు, వదిలేయడానికి వీలుగా కాల్వలతో కూడిన ఎత్తైన నారుమడులు చేసుకోవాలి. వరి విత్తనాలు నానబెట్టడానికి వాడే గోనె సంచి కొంచెం పెద్దగా ఉండేలా రైతులు జాగ్రత్తలు తీసుకోవాలి. అప్పుడే తేజమైన మొలక వస్తుంది. నారుమడి దున్నేటప్పుడు 250 కిలోల పశువుల ఎరువు ప్ర తి రెండు గుంటలకు వేయాలి. విత్తన శుద్ధి విధిగా చేసుకోవా లి. వరి విత్తనశుద్ధికి కిలో విత్తనానికి మూడు గ్రాముల కార్బెండజిమ్ కలిపి 24గంటల తర్వాత చల్లాలి. రెండు గుం టల నారమడిలో రెండు కిలోల నత్రజని, కిలో భాస్వరం, కిలో పొటాష్ ఇచ్చే ఎరువులను విత్తే ముందు సగంవిత్తిన 15రోజులకు సగంవేయాలి. భాస్వరం, పొటాష్ విత్తే ముందు వేయాలి. దుంపనార మడికైతే లీటర్ నీటిలో కిలోవిత్తనానికి ఒక గ్రాము కార్బెండిజం, లీటర్ మొలక కట్టిన విత్తనాన్ని నారుమడిలో పలుచగా సమానంగా చల్లాలి. చి క్కగా అలిపిన నారు సన్నగా పెరగడంతో నాటే సమయం లో ఒకే కుదురుకు 5.6 మొక్కలు పెట్టే అవకాశం ఉం టుంది. నారుమడి చుట్టూ గట్ల మీద చీడపీడలకు ఆశ్రయం ఇచ్చే తుంగ, చిప్పెర, గరిక ఊసలం వంటి కలుపు మొక్క లు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. అగ్గితెగులు బ్యాక్టీరి యా, ఆకు ఎండు తెగులు నివారణకు సస్యరక్షణ చర్యలు చేపట్టాలి. నారుమడిలో నారు తీయడానికి వారం ముందు రెండు గుంటల నారుమడికి 800 గ్రాములు కర్బో క్యురాన్ గుళికలు ఇసుకలో కలిపి చల్లి, పల్చగా నీరు పెట్టాలి. త ద్వారా ఉల్లి కోడు కాండం తొలి చూపును నివారించవచ్చు. పూర్తిస్థాయిలో నారుమడిలో సస్యరక్షణను పాటించినట్లయి తే వరి సాగులో అనుకున్న రీతిలో దిగుమతి పొందేందుకు రైతులకు అవకాశం ఉంటుంది.

దిగుబడిలో నారుమడి కీలకం

రైతులు ఖరీఫ్‌లో వరి సాగు చేసుకునేందుకు సస్యరక్షణ చర్యలు, నారుమడి పంపకం గురించి ముందుగానే తెలుసుకోవాలి. మేలైన గింజలను ఎంపిక చేసుకోవాలి. వాటిని ఒకరోజు నానబెట్టి చల్లినట్లయితే అనుకున్న రీతిలో మొలక వస్తుంది. నారుమడిలో ఎక్కువ స్థాయిలో నీరు ఉంచకుండగా మొలకకు కావలసినంతనే పెట్టాలి. అవసరమైన క్రిమిసంహారక మందులు వాడితే వరి దిగుబడి బాగా వస్తుంది.

- మిథున్ చక్రవర్తి, వ్యవసాయ అధికారి, మక్తల్

గ్రామాలాభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తా

- **సీసీ రోడ్డు పనులకు ఎమ్మెల్యే శ్రీహరి భూమిపూజ**

సీసీరోడ్డు పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శ్రీహరి

ఊట్కూర్, జూన్ 30: మక్తల్ నియోజకవర్గంలోని ప్రతి మారుమూల గ్రామాన్ని అభివృద్ధిలోకి తీసుకురావడానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. మండలంలోని సంస్థాపూర్ క్రాస్‌రోడ్డు నుంచి ఇడ్లూరు శంకర లింగేశ్వరస్వామి ఆలయానికి రూ.15లక్షలతో చేపట్టిన సీసీరోడ్డు పనులకు ఎమ్మెల్యే భూమిపూజ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ.. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన ప్రతి హా మీని కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేరుస్తుందన్నారు. ఎన్నికల మ్యానిఫెస్టోలో భాగంగా మ హిళలకు ఉచితంగా ఆర్టీసీ బస్సుసౌకర్యం కల్పించామని, అర్హత ఉన్న ప్రతి పేద కుటుంబానికి 200యూనిట్ల ఉచిత విద్యుత్‌ను అందిస్తున్నామని తెలిపారు. పంద్రాగస్టు నాటికి రూ.2లక్షల రుణమాఫీ చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా శంకర లింగేశ్వరస్వామి ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ ఎల్కోటిలక్ష్మి, బాల్‌రెడ్డి, మాజీ ఎంపీపీ మణెమ్మ, నాయకులు లక్ష్మీరెడ్డి, నారాయణరెడ్డి, విఘ్నేశ్వర్‌రెడ్డి, ఆనంద్‌గౌడ్, భీమకవి, లింగం, అశోక్, రవికుమార్ పాల్గొన్నారు.

నేడు 'నారాయణపేట జిల్లా సమగ్రస్వరూపం' గ్రంథావిష్కరణ

నారాయణపేట రూరల్, జూన్ 30 : తెలంగాణలోని 33జిల్లాల సమగ్ర స్వరూప గ్రంథాల పరంపరలో భాగంగా తెలంగాణ సారస్వత పరిషత్తు రూపొందించిన 'నారాయణపేట జిల్లా సమగ్ర స్వరూప గ్రంథం'ను సోమవారం ఉదయం 10 గంటలకు ఆవిష్కరించనున్నట్లు తెలంగాణ సారస్వత పరిషత్తు ప్రధాన కార్యదర్శి డాక్టర్ జి.చెన్నయ్య శనివారం ప్రకటనలో తెలిపారు. తెలంగాణ సారస్వత పరిషత్తు అధ్యక్షుడు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి అధ్యక్షతన జిల్లా కేంద్రంలోని సీఎన్ఆర్ స్మారక ప్రభుత్వ డిగ్రీ కళాశాల సమావేశ మందిరంలో గ్రంథావిష్కరణ ఉంటుందని పేర్కొన్నారు.

కలెక్టర్ సిక్తా పట్నాయక్ ముఖ్య అతిథిగా, సీఎన్ఆర్ కళాశాల ప్రధానాచార్యుడు నారాయణగౌడ్, సమగ్ర స్వరూప గ్రంథ కోర్ కమిటీసభ్యులు డాక్టర్ కె.బాలస్వామి, రామ్మోహన్‌రావు, జి.కుర్మయ్యయాదవ్, తాటి కృష్ణ అతిథులుగా హాజరుకానున్నారన్నారు. కోర్ కమిటీ సభ్యులు, గ్రంథానికి వ్యాసాలు అందించిన రచయితలను జ్ఞాపికలు, శాలువ, పుస్తకాలతో సత్కరించనున్నట్లు తెలిపారు.

మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలి

బొటానికల్ గార్డెన్‌లో మొక్కనాతున్న కృష్ణసాగర్, స్థానికులు

- **పాదయాత్రికుడు కృష్ణసాగర్**

జడ్చర్ల టౌన్, జూన్ 30 : ప్రతిఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని పర్యావరణ పరిరక్షకుడు కృష్ణసాగర్ అన్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం అలంపూర్ నుంచి హైదరాబాద్ వరకు చేపట్టిన పాదయాత్రలో భాగంగా ఆయన ఆదివారం జడ్చర్లలోని పలుప్రాంతాల్లో మొక్కలు నాటారు. మొదటగా అయ్యప్పస్వామి ఆలయం, వాసవీ కల్యాణమండపం, తెలంగాణ బొటానికల్ గార్డెన్, మున్సిపల్ కార్యాలయం వద్ద మొక్కలు నాటి నీళ్లుపోశారు. ఈ సందర్భంగా పర్యావరణంపై ప్రజల్లో చైతన్యం తీసుకురావాలన్న ఆలోచనతో పాదయాత్ర చేస్తూ అవగాహన కల్పిస్తున్నట్లు కృష్ణసాగర్ చెప్పారు.

ఈ సందర్భంగా కృష్ణసాగర్‌కు జడ్చర్లకు చెందిన వివిధపార్టీల నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. కార్యక్రమంలో కౌన్సిలర్ సతీశ్, మాజీ సర్పంచి ప్రణీల్‌చందర్, అయ్యప్పస్వామి ఆలయ కమిటీ సభ్యులు చంద్రయ్య, రంజిత్‌బాబు, బీజేపీ మహిళా మోర్చా అధ్యక్షురాలు సాహితీరెడ్డి, గోవర్ధన్, సత్యంసాగర్, బీసీ సమాజ్ జిల్లా కన్వీనర్ శ్రీనివాస్, బొటానికల్ గార్డెన్ సమన్వయకర్త సదాశివయ్య, నారాయణ, మల్లేశ్, తరుణ్, గోపీనాథ్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

నా క్లయింట్లు (1) శోభా రాణి తండ్రి లక్ష్మా రాయుడు (2) రాఘవేందర్ తండ్రి లక్ష్మా రాయుడు, ఇద్దరి నివాసం నేరేడ్గం గ్రామం, మాగనూరు మండలం, నారాయణపేట జిల్లా అను వారి సూచనల ప్రకారము సమస్త ప్రజానీకానికి, బ్యాంకులు, ఫైనాన్షియల్ ఇన్స్టిట్యూషన్లు మరియు ప్రభుత్వ ప్రభికారములన్నింటికీ ఇందుమూలముగా తెలియజేయడము ఏమనగా, నా క్లయింట్ల చిన్నాన్న గారైన శ్రీ శ్రీనివాస్ రాయుడు @ నాయక్ శ్రీనివాసులు తండ్రి అనంతయ్య నివాసం నేరేడ్గంధిడ్డి గ్రామం, మాగనూరు మండలం, నారాయణపేట జిల్లా అను అతడు **మాగనూరు మండలం, నేరేడ్గం గ్రామ శివారులో గల సర్వే నెం.253/ఉ2 విస్తీర్ణం 14 గుంటలు, సర్వే నెం. 259/ఇ2 విస్తీర్ణం 2 ఎకరాల 8 గుంటలు, సర్వే నెం.264/ఇ2 విస్తీర్ణం 19 గుంటలు, సర్వే నెం.269/ఆ విస్తీర్ణం 27 గుంటలు, సర్వే నెం.280/ఆ విస్తీర్ణం 18 గుంటలు, మొత్తం కలిపి 4 ఎకరాల 6 గుంటల** భూమికి పట్టాదారుగా ఉన్నారు. అయితే ఆయన మతిస్థిమితం సరిగా లేనందువలన పలు చోట్లకు ప్రయాణం చేస్తూ అప్పుడప్పుడూ స్వగ్రామానికి తిరిగి వస్తుంటాడు. అయితే అతడి భార్య అయిన సుశీల గారు మరణించినారు. కాబట్టి అతడు స్వగ్రామానికి వచ్చిన ప్రతిసారి నా క్లయింట్ల ఇండ్లలో ఉండి మరలా వెళ్లిపోయేవారు. ఆ విధంగా నా క్లయింట్లను పై తెలిపిన శ్రీనివాస్ రాయుడు @ నాయక్ శ్రీనివాసులు గారు కొంత కాలం క్రితం అనగా 6 నెలల క్రితం కలిసి కొంత డబ్బు అప్పు కూడా తీసుకొని వెళ్లినారు. అయితే అతడి భూమిని నా క్లయింట్లు కబ్జాలో పెట్టుకొని వ్యవసాయం చేయిస్తున్నారు.

ఇదిలా ఉండగా, పై తెలిపిన శ్రీనివాస్ రాయుడు @ నాయక్ శ్రీనివాసులు గారికి గాని, నా క్లయింట్లకు గాని ఏ విధంగా కూడా సంబంధం లేని చెన్నమ్మ అనే వ్యక్తి, ఆమె శ్రీనివాస్ రాయుడు @ నాయక్ శ్రీనివాసులు గారి భార్యనే తప్పుడు కథను సృష్టించి, శ్రీనివాస్ రాయుడు @ నాయక్ శ్రీనివాసులు గారు 2008 సంవత్సరంలో అనగా 11-04-2008 నాడు మరణించినాడని రెవెన్యూ అధికారులకు తప్పుడు సమాచారం ఇచ్చి, తేది 14-08-2011 నాడు ఒక మరణ ధృవ పత్రము (Death Certificate) సృష్టించినది. మరియు పై తెలిపిన చెన్నమ్మ పై తెలిపిన శ్రీనివాస్ రాయుడు @ నాయక్ శ్రీనివాసులు గారి పేరట పట్టా గల భూమిని కాజేయాలనే దురుద్దేశముతో మాగనూరు తహశీల్దారు గారిని ఆశ్రయించి, శ్రీనివాస్ రాయుడు @ నాయక్ శ్రీనివాసులు గారు మరణించాడని, అతడికి తాను మాత్రమే భార్యనని, వారసురాలినని తప్పుడు సమాచారము ఇచ్చి, చట్ట విరుద్ధంగా పై తెలిపిన మొత్తం భూమిని వారసత్వ పట్టా మార్పిడి అప్లికేషన్ నెం.2300289227 ద్వారా శ్రీనివాస్ రాయుడు @నాయక్ శ్రీనివాసులు గారి పేరి నుండి తన పేరట పట్టా మార్పిడి చేసుకున్నది.

వాస్తవముగా శ్రీనివాస్ రాయుడు @ నాయక్ శ్రీనివాసులు గారికి పై తెలిపిన చెన్నమ్మతో ఎలాంటి సంబంధము లేదు. అదే విధంగా పై తెలిపిన శ్రీనివాస్ రాయుడు @ నాయక్ శ్రీనివాసులు గారు ఇంకా బ్రతికే ఉన్నారు. కానీ పై తెలిపిన భూమిని కాజేయాలనే ఉద్దేశముతో చెన్నమ్మ తప్పుడు పత్రాలు సృష్టించి శ్రీనివాస్ రాయుడు @ నాయక్ శ్రీనివాసులు గారు బ్రతికి ఉన్నప్పటికీ చట్టవిరుద్ధముగా తప్పుడు మరణ ధృవ పత్రము సృష్టించి పై తెలిపిన భూమి యొక్క పట్టా తన పేరట మార్పిడి చేసుకున్నది. అంతే కాకుండా తన పేరట పట్టా చేసుకున్న భూమిని ఇప్పుడు ఇతరులకు అమ్మి లాభం పొందాలని ప్రయత్నిస్తున్నదని నా క్లయింట్లకు తెలిసినది. కాబట్టి ఎవరు కూడా పై తెలిపిన చెన్నమ్మ నుండి కానీ మరెవరి నుండి కానీ శ్రీనివాస్ రాయుడు @ నాయక్ శ్రీనివాసులు గారి సమ్మతి లేనిదే లేదా సంబంధిత కోర్టు ఆదేశాలు లేనిదే పై తెలిపిన పట్టా భూమిని కొనుగోలు చేయరాదని, అది చట్ట విరుద్ధమని తెలియజేయడమైనది. ఒక వేళ అట్లు చేసినా కొనుగోలు చేసిన వారు చట్టపరమైన చర్యలకు, తీవ్ర నష్టానికి బాధ్యులు కాగలరని తెలుపనైనది.

ఇట్లు :- **శ్రీ మల్లికార్జున్** మరియు **సురేంద్రాచారి వి.** న్యాయవాదులు, నారాయణపేట టౌన్ మరియు జిల్లా. సెల్ నెం.8977619064

రేపు కిడ్స్ ఈవెంట్ జిల్లా స్థాయి ఎంపికలు

నారాయణపేట టౌన్, జూన్ 30: పట్టణంలోని మినీ స్టేడియంలో ఈనెల2న అథ్లెటిక్స్ కిడ్స్ ఈవెంట్స్‌లో(అండర్8, అండర్ 10, అండర్12) జిల్లా స్థాయి ఎంపికలు ఉంటాయని అథ్లెటిక్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి రమణ ఆదివారం ప్రకటనలో తెలిపారు. జిల్లా స్థాయిలో ఎంపికైన క్రీడాకారులు జులై 7న హైదరాబాద్‌లోని గచ్చిబౌలి గోపిచంద్ అకాడమీలో రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. ఇతర వివరాలకు 9100753683, 9059325183 నెంబర్‌ను సంప్రదించాలని వారు పేర్కొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

TEACHERS AVAILABLE

★KERALA TEACHER'S are available for immediate appointment. Schools can contact for teacher's. **Cotact: 7012044141**

NT-MBNR

ప్రకటన

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

27న ఎన్టీఆర్ కళాశాలలో జాతీయ సదస్సు

బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న మధుసూదన్‌రెడ్డి

పాలమూరు, జూన్ 30: స్థానిక ఎన్టీఆర్ మహిళా డిగ్రీ కళాశాలలో ఈ నెల 27న ఎమర్జింగ్ ట్రెండ్స్ ఇన్ మ్యాథమెటికల్ ఎడ్యుకేషన్ పెడగోగికల్ ఇన్నోవేషన్స్ అంశానికి సంబంధించి జాతీయ సదస్సు నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా.విజయ్‌కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆదివారం పాలమూరు విశ్వవిద్యాలయంలో జాతీయ సదస్సుకు సంబంధించి కరపత్రాన్ని పీయూ రిజిస్ట్రార్ డా.మధుసూదన్‌రెడ్డి ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గణితశాస్త్ర విద్యలో మార్పుల గురించి పరిశోధనలపై సెమినార్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. రాష్ట్రంతో పాటు జాతీయస్థాయిలో ఆసక్తి గల వారి నుంచి అబ్స్ట్రాక్ట్స్‌ను ఈనెల 17వ తేదీ వరకు సమర్పించాలని సూచించారు. కార్యక్రమంలో వైస్‌ప్రిన్సిపాల్ డా.గంగాధర్, కళాశాల గణితశాస్త్ర విభాగాధిపతి డా.విజయలక్ష్మి, అధ్యాపకులు డా.రాజేశ్వరి, రవళి, కేశవర్ధన్‌గౌడ్, రాజవర్ధన్‌గౌడ్, ప్రదీప్ పాల్గొన్నారు.

ఉచిత వైద్యశిబిరం విజయవంతం

జడ్చర్లటౌన్, జూన్30: పట్టణంలోని మారుతీనగర్‌కాలనీలో కేశవ, మాధవ ప్రేరణ సమితి ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. డాక్టర్లు మధుసూదన్ రెడ్డి, శ్రీనివాసులు వృద్ధులు, అనాథ పిల్లలకు వైద్యపరీక్షలు చేసి ఉచితంగా మందులు అందజేశారు. అదేవిధంగా జాతీయ వైద్య దినోత్సవం పురస్కరించుకొని వైద్యులను సన్మానించారు. ఈ సందర్భంగా కేశవ మాధవ ప్రేరణ సమితి గౌరవ అధ్యక్షుడు గుండేరావు, వీహెచ్‌పీ ఉపాధ్యక్షుడు జైపాల్‌రెడ్డి మాట్లాడారు. కార్యక్రమంలో అఖిల్‌రెడ్డి, అరుణ్, లావణ్య, సురేశ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

వ్యాపారసంఘం సంఘం అధ్యక్షుడిగా గంజికృష్ణ

మిడ్జిల్, జూన్ 30: మిడ్జిల్ మండల వ్యాపార సంఘం అధ్యక్షుడిగా గంజి కృష్ణను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం మండల కేంద్రంలోని ఈదమ్మ ఆలయంలో వ్యాపారులు సమావేశం నిర్వహించారు. అంతకుముందు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, కమిటీని ఎంపిక చేశారు. గౌరవ అధ్యక్షులుగా బాల్‌రెడ్డి, రాజేశ్వర్, ఉపాధ్యక్షులుగా శ్రీనివాసులు, శంకర్, ప్రధాన కార్యదర్శిగా జహీంగీర్, కోశాధికారులుగా బాల్‌నారాయణ, నిరంజన్, ప్రచార కార్యదర్శిగా శ్రీనివాస్, కేశవ్, కార్యవర్గసభ్యులను ఎంపిక చేశారు. కార్యక్రమంలో వ్యాపారస్తులు ఉన్నారు.

ఖోఖో క్రీడాకారులకు సన్మానం

ఖోఖో క్రీడాకారులను సన్మానిస్తున్న దృశ్యం

మక్తల్, జూన్30: అంతర్జాతీయ ఖోఖో దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం ఘనంగా సన్మానించారు. ఏకలవ్య స్పోర్ట్స్ ఆధ్వర్యంలో మక్తల్ మినీ స్టేడియంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. అంతకుముందు పట్టణంలో క్రీడాకారులు జాతీయ జెండాలతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏకలవ్య స్పోర్ట్స్ అధ్యక్షుడు బి.గోపాలం, డీవైఎస్‌వో వెంకటేశ్ మా ట్లాడుతూ ఉమ్మడి పాలమూరు జిల్లాకు చెందిన ఖోఖో క్రీ డాకారులను సన్మానించడం ఆనందంగా ఉందన్నారు. కా ర్యక్రమంలో మహబూబ్‌నగర్ ఖోఖో కార్యదర్శి బాలయ్య, రూప, దీప, శిల్ప, పుష్ప, సౌమ్య, స్వరూప, రమేశ్, అమ్రేశ్, దామోదర్, బాబు, శ్రావణి, ప్రవంతి, వెంకటేశ్ పాల్గొన్నారు

ముసురుకు చిగురిస్తున్న ఆశలు

భూత్పూర్, జూన్ 30 : మండలంలో ముసురు వానకురవకపోవడంతో మెట్టపంటలు వాడిపోయే దశకు చేరుకున్నాయి. మంగళవారం, బుధవారం వరకు వాడిపోయిన జొన్న, పత్తి, ఆముదం, కందిపంటలు శుక్రవారం, శనివారం కురిసిన చిరుజల్లులకు మెట్టపంటలన్నీ కళకళాడుతున్నాయి. వర్షాకాలం మొదట్లో రోహిణీకార్తి ప్రారంభంలో మంచి వర్షం కురవడంతో రైతులు ఎంతో సంతోషం వ్యక్తం చేస్తూ జొన్నలు, పత్తి, ఆముదాలు, కందులను నాటారు. దాదాపు నెలన్నర తర్వాత ముసురు కురవడంతో రైతులు ఆనందం వ్యక్తం చేశారు.

అనుకున్న సమయంలో పంటలకు వర్షాలు కురిస్తే పంటపొలాలు కళకళాడుతాయి.

నాలుగురోజుల కిందటజొన్న చేను

నేటి జొన్న చేను

పాలమూరులో కుండపోత వర్షం..

- **కరెంట్ కోతలతో ఇబ్బందిపడ్డ ప్రజలు**

మహబూబ్‌నగర్, జూన్ 30: జిల్లాలో శనివారం రాత్రి నుంచి ఆదివారం రాత్రి వరకు పలు ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షం కురిసింది. సాయంత్రం కుండపోతగా కురిసింది. రోడ్లపై నీళ్లు నిలవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. మహబూబ్‌నగర్‌లో 42మి.మీ. అత్యధిక వర్షపాతం నమోదైంది. ఆదివారం ఉదయం నుంచి రాత్రి వరకు ఓ మోస్తరు వర్షం కురుస్తుండడంతో ప్రజలు ఇండ్లలోనే ఉండిపోయారు. కరెంట్ లేకపోవడంతో తీవ్ర అవస్థలుపడ్డారు. అసలే వర్షాకాలం కావడంతో దోమలు, పురుగుల బెడద పెరిగింది. జిల్లాలోని అన్ని మండల్లాలో ముసురువాన కురిసింది.

జడ్చర్లలో భారత విజయోత్సవ సంబురం

జడ్చర్లలో సంబురాల్లో పాల్గొన్న వాకర్స్ అసోసియేషన్ సభ్యులు

జడ్చర్ల టౌన్, జూన్ 30: భారత క్రికెట్ జట్టు టీ20 ప్రపంచకప్‌ను గెలుపొందడంతో జడ్చర్లలోని స్టేడియం మైదానంలో ఫ్లైవాక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం విజయోత్సవ వేడుకలు నిర్వహించారు. సభ్యులు, పీఈటీలు, వాకర్స్, క్రీడాకారులు, క్రీడాఅభిమానులు పెద్దసంఖ్యలో తరలివచ్చి స్టేడియం మైదానంలో జాతీయ జెండాలు చేతబట్టుకొని ర్యాలీ నిర్వహించారు. జయహో ఇండియా అంటూ కేక్ కట్‌చేసి పంచారు. కార్యక్రమంలో ఫ్లైవాక్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

టీ20 ప్రపంచకప్ సంబురాలు

మిడ్జిల్, జూన్ 30: టీ20 క్రికెట్ ఫైనల్ మ్యాచ్‌లో ఇండియా విజయం సాధించడంతో మండల క్రీడాకారులు హర్షం వ్యక్తంచేశారు. ఆదివారం మండల కేంద్రంలోని క్రీడామైదానంలో క్రికెట్ కీడాకారులు కేక్ కట్‌చేసి సంబురాలు నిర్వహించారు. ఇండియా టీ20 టీమ్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. వారిని ఆదర్శంగా తీసుకొని గ్రామీణ స్థాయిలో క్రీడాకారులు ప్రతిభను చాటాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండల క్రికెట్ అసోసియేషన్ సభ్యులు నిస్సార్, మల్లేశ్, వరుణ్ రాజు, శేఖర్, రాంబాబు, బాలు, శివ తదితరులు ఉన్నారు.

క్రీడాకారుల సంబురాలు

రైతుల అభిప్రాయాలు ప్రభుత్వం దృష్టికి..

మహాజన సభలో మాట్లాడుతున్న ఏడీఏ సుధాకర్

- **పేట ఏడీఏ జాన్ సుధాకర్**

ధన్వాడ, జూన్ 30: రైతు భరోసా విషయమై రైతుల అభిప్రాయాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని నారాయణపేట జిల్లా వ్యవసాయశాఖ అధికారి జాన్‌సుధాకర్ తెలిపారు. ఆదివారం మండల కేంద్రంలోని సింగిల్‌విండో కార్యాలయం దగ్గర చైర్మన్ వెంకట్‌రాంరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సింగిల్‌విండో మహాజన సభలో ఆయన మాట్లాడారు. రైతులు కొంతమంది మాట్లాడుతూ రైతు భరోసాను 15 ఎకరాల వరకు ఇవ్వాలని సూచించారని, అలాగే అదాయపు పన్ను కడుతున్న రైతులకు కూడా రైతు భరోసా ఇవ్వాలని అభిప్రాయాలు తెలిపారని చెప్పారు. సింగిల్‌విండో చైర్మన్ వెంకట్‌రాంరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగం ఉన్న, ఆదాయపు పన్ను కడుతున్నప్పటికీ 15ఎకరాలలోపు వారికి రైతు భరోసా ఇవ్వాలని సూచించారు. బీఆర్ఎస్‌కు చెందిన రైతులు శివారెడ్డి, మల్లేశ్ గౌడ్ మాట్లాడుతూ ప్రతి ఏడాది జూన్ మొదటి వారంలో రైతుల ఖాతాలో డబ్బులు జమచేయాలని సూచించారు. సమావేశంలో కాంగ్రెస్ నాయకుడు సత్యారెడ్డి ఎంపీటీసీలు గోవర్ధన్‌గౌడ్, ఉమేశ్‌కుమార్, సీఈవో వెంకట్‌రాములు, ఏవో శివకుమార్, అఖిల పక్ష నాయకులు, రైతులు పాల్గొన్నారు.

ఘనంగా పూర్వవిద్యార్థుల సమ్మేళనం

నవాబ్‌పేట, జూన్ 30: మండలంలోని కారుకొండ ఉన్నత పాఠశాలకు చెందిన 1998-99 బ్యాచ్ పదో తరగతి విద్యార్థుల ఆదివారం ఆత్మీయ సమ్మేళనా న్ని పాఠశాలలో నిర్వహించారు. సుమారు 25ఏండ్ల తర్వాత ఒకే వేదికపై కలుసుకున్న పూర్వవిద్యార్థులు వారి చిన్ననాటి తీపిజ్ఞాపకాలను నెమరేసుకున్నా రు. కార్యక్రమంలో జీహెచ్ఎం దశరథ్‌నాయక్, ఉపాధ్యాయులు అశోక్‌కుమార్, పూర్వవిద్యార్థులు ప్రసాద్, రాములు, గోవిందు, జంగయ్య, ఖదీర్, వెంకటయ్య, పాండు పాల్గొన్నారు.



ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు

కురుమూర్తిస్వామిని దర్శించుకున్న కలెక్టర్

దేవరకద్ర రూరల్ (చిన్న చింతకుంట), జూన్ 30 : చిన్నచింతకుంట మండలం అమ్మాపూర్ సమీపంలో కురుమూర్తిస్వామి ఆలయాన్ని ఐఏఎస్ అధికారి శశాంక్‌గోయల్ ఆదివారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ కార్యనిర్వహణ అధికారి మదనేశ్వర్‌రెడ్డి ఆలయ అర్చకులతో కలిసి ఆయనకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ప్రత్యేక అర్చనలతో పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పెంచిన పింఛన్‌లు ఇవ్వాలి

నారాయణపేట టౌన్, జూన్ 30: రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం దివ్యాంగులకు పింఛన్ రూ.6వేలు, వృద్ధులకు రూ.4వేలు అందించాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కాశప్ప, రాధ డిమాండ్ చేశారు. ఆదివారం పట్టణంలోని సీఐటీయూ కార్యాలయంలో ఏర్పాటు చేసిన జిల్లా కమిటీ సమావేశంలో వారు మాట్లాడారు. అధికారంలోకి వచ్చాక పెన్షన్ పెంపు గురించి పట్టించుకోకపోవడం లబ్ధిదారులను మోసం చేయడమేనన్నారు. అలాగే దివ్యాంగుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ జులై 3న కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలోని దివ్యాంగులు, వితంతువులు, వృద్ధులు అధిక సంఖ్యలో పాల్గ